

మాడ్గుల : బీఆర్ఎస్ సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# గులాబీ సభను జయప్రదం చేయండి

మాడ్గుల, ఏప్రిల్ 23 : వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మాడ్గుల మాజీ సర్పంచ్ జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 33 గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిరుమల్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**రజతోత్సవ పండగకు తరలిరండి**

**కడ్తాల్ :** తెలంగాణ ప్రజా గొంతుకలను ఏకం చేసి తెలంగాణ సాధనలో ముందుడి నడిపించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. కడ్తాల్‌లో రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేరుతో రాస్తున్న గోడ రాతలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి జరిగే రజతోత్సవ సభకు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నాయకత్వంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ప్రతి తండా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు తరలిరానున్నట్లు తెలిపారు.

**బీఆర్ఎస్ సభకు తరలిరావాలి**

**తుర్కయాంజాల్ :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పార్టీ సీనియర్ నాయకుడు, తుర్కయాంజాల్ రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ మేతరి అశోక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఇంటిపై గులాబీ జెండాను ఏర్పాటు చేసి సభకు తరలి రావాలని కోరారు.

# గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

షాబాద్, ఏప్రిల్ 23: పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సోలీపేట్, బొబ్బిలిగామ గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాడి పరిశ్రమను పోషించుకుని జీవనం సాగించే రైతులకు మంచి ఆదాయం ఉంటుందని చెప్పారు. పశువులకు ఉచి తంగా వేస్తున్న టీకాల కార్యక్రమాన్ని గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చే సుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది గోపి, విద్యాసాగర్, సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



జూట్ బ్యాగులను అందజేస్తున్న ఓరుగంటి యాదయ్య

తుర్కయాంజాల్, ఏప్రిల్ 23 : పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని ఇఫో రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. మంగళవారం రాత్రి తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ రాజీవ్ గృహకల్పలో ఇఫో ఆర్గనైజర్ శివకుమార్ ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని తెలిపారు. అనంతరం ప్రజలకు జూట్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# భూభారతిపై అవగాహన అవసరం

**రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి, ఏప్రిల్ 23 (నమస్తేతెలంగాణ):భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టం 2025ను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రారంభించామని తెలిపారు. చట్టంపై ప్రజలు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి తీసుకొచ్చినట్లు తెలిపారు. వీటిలో అన్ని రకాల దరఖాస్తులు ఉన్నాయన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయటానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం మే మొదటి వారం నుంచి గ్రామాల్లో సదస్సులు నిర్వహించేందుకు వచ్చే అధికారులకు అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, సరూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ
- ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన అధికారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఘ్నేష్‌గౌడ్



అబ్దుల్లాపూర్‌మెట్ : ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన దాసరి భానుప్రియను సన్మానించి అభినందిస్తున్న సీపీఐ రాష్ట్ర నాయకులు

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 23 : చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన 10 మంది విద్యార్థులను బుధవారం స్థానిక విద్యా వనరుల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విఘ్నేష్‌గౌడ్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంఈవో పురందాస్, సీఐ భూపాల్ శ్రీధర్‌తో కలిసి ఆర్డీవో సన్మానించి అభినందించారు. 470 మార్కులకు 468 మార్కులు సాదించిన విద్యార్థినికి రూ.10 వేలు, 465 మాక్కులు సాదించిన 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం 55వేల రూపాయలను నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగనపుడే సమాజంలో మంచి గుర్తింపు, పేరు వస్తుందన్నారు. చదువు విలువ తెలిసి ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిస్తున్న విఘ్నేష్‌గౌడ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన చేవెళ్ల ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులను స్థానిక పీఏసీఎస్ చైర్మన్ దేవర సమతావెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేక అభినందించి సన్మానించారు. ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, యువజన మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ , పీఏసీఎస్ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నప్ప రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భానుప్రియకు సీపీఐ నేతల సన్మానం**

**అబ్దుల్లాపూర్‌మెట్ :** ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మండల పరిధిలోని రావినారాయణరెడ్డి కాలనీ ఫేస్–2కు చెందిన బీవోసీ రంగారెడ్డి అధ్యక్షుడు, ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యుడు దాసరి ప్రసాద్ ఉమాదేవి దంపతుల కూతురు దాసరి భానుప్రియ ఎంపీసీలో 470/449 మార్కులు సాధించి సత్తాచాటింది. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు అజ్మీర హరిసింగ్‌నాయక్ బుధవారం భానుప్రియను సన్మానించి అభినందించారు.



బొంగుళూరు ప్రమిద గార్డేన్‌లో బీఆర్ఎస్ కార్యకర్త సోదరి వివాహానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. - ఆదిబట్ల, ఏప్రిల్ 23

# ప్రోగ్రెస్ కార్డులు అందుకున్న విద్యార్థులు



పాటిగడ్డ కేజీబీవీలో పొగ్రెస్‌కార్డులను అందుకున్న విద్యార్థులు

కేశంపేట, ఏప్రిల్ 23 : ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు వేసవి సెలవులను ప్రకటించడంతో బుధవారం చివరి రోజు ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. మండల పరిధిలోని 29ప్రాథమిక, 9యూపీఎస్‌లు, 8జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు గురుకుల, కేజీబీవీ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమక్షంలో పొగ్రెస్ కార్డులను అందజేశారు. వేసవి సెలవులు ప్రారంభం కావడంతో విద్యార్థులు తమ స్నేహితులకు వీడ్కోలు చెబుతూ ఉత్సాహంగా గడిపారు. ఆయా కార్యక్రమాల్లో కేశంపేట జీహెచ్‌ఎం విద్యావతి, కేజీబీవీ ఎస్‌వో గౌసియాబేగం, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కేజీబీవీ విద్యార్థులకు అభినందనలు**

మండల పరిధిలోని పాటిగడ్డ సమీపంలోగల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని చివరిరోజు సందర్శించిన మండల విద్యాధికారి చంద్రశేఖర్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటర్ సీఈసీ మొదటి సంవత్సరంలో టాపర్‌గా అనిత(446/500), సుమిత్ర(470/500), సీఈసీ ద్వితీయ సంవత్సర విభాగంలో దీపిక(948/1000), ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సర విభాగంలో ఇందు (969/1000) మార్కులు సాధించచిన విద్యార్థులను ఎంఈవో ప్రత్యేకంగా అభినందించారు.

# మే డేను విజయవంతం చేయాలి



మే డే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

తుర్కయాంజాల్, ఏప్రిల్ 23 :ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను విజయవంతం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్ర మోహన్ అన్నారు. బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మే డే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే డే రోజున జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజాస్వామ్య హక్కుల హక్కుల రక్షణ కోసం నిర్వహించే భారీ ప్రదర్శనలు, బహిరంగ సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమాయకులపై ఉగ్రవాదుల దాడి బాధాకరం

- బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్
- పలు ప్రాంతాల్లో నిరసనలు, కొవ్వొత్తుల ర్యాలీలు




ఆమనగల్లు: హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

ఆమనగల్లు, ఏప్రిల్ 23 : కశ్మీర్‌లో ఉగ్రదాడి అమానుషమని, పర్యాటకులను కాల్చి చంపిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి గుండా దుండగులను కఠినంగా శిక్షించాలని జాతీయ పతాకం పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. అనంతరం పత్యానాయక్ మాట్లాడుతూ.. ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సురమల్ల సుభాశ్, రమేశ్‌నాయక్, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, పంతూనాయక్, కమఠం వెంకటయ్య, హేమ్లా నాయక్, నాయకులు కొమ్ము ప్రసాద్, ఎనుమల్ల రమేశ్, వెంకటేశ్, రమేశ్‌నాయక్, యాదయ్య, శివకుమార్, సైదుల్, చలిచీమల సతీశ్, మహేశ్, శ్రీను, మాల్యా, శ్రీకాంత్, మణిపాల్, పత్య, గణేశ్, రాములు, శివ, ఉమ్లా, మల్లేశ్ పాల్గొన్నారు.

**కొవ్వొత్తుల ర్యాలీ**

**చేవెళ్లటౌన్ :** పహల్గాం దాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి ఉరితీయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం డిమాండ్ చేశారు. దాడికి నిరసనగా బుధవారం చేవెళ్లలో బీజేపీ అధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ డౌన్, డౌన్ అంటూ టెర్రరిస్టులు నశించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాగేశ్ తదితరులు ఉన్నారు.

**ఉగ్రవాదులను మట్టుబెట్టాలి**

**తుర్కయాంజాల్ :** కశ్మీర్‌లో హిందువులపై ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారెడ్డి, బచ్చిగళ్ల రమేశ్ పాల్గొన్నారు.

**కొత్తూరులో..**

**కొత్తూరు :** కశ్మీర్‌లో అమాయక టూరిస్టులపై ఉగ్రవాదులు దాడికి నిరసనగా కొత్తూరు పూలే చౌరస్తాలో బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, నాయకులు, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, గ్రామ తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్‌లో..**

**కడ్తాల్ :** మండల కేంద్రంలో హిందు సంఘాల ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేవారు. ఉగ్రవాదుల దాడులో అసువులు బాసిన మృతులకు కొవ్వొత్తుతో నివాళి అర్పించారు. కార్యక్రమంలోని ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ రెడ్డి, నాయకులు భగీరథ్, మహేశ్ , రవీందర్ రెడ్డి, మాన్య నాయక్, అశోక్ రెడ్డి, ప్రభు, విక్రమ్, మహేశ్, మహేశ్ గౌడ్, చందు, అంజి, పెంటా రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్‌లో..**

**మొయినాబాద్ :** కశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా నిరసిస్తూ బుధవారం మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, మాధవరెడ్డి, జ్ఞానేశ్వర్, సహదేవ్, వీరారెడ్డి, సీతారాంరెడ్డి, ఆనంద్, ప్రశాంత్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, అశోక్‌యాదవ్, జైపాల్‌రెడ్డి, జగపతి, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్లటౌన్: కొవ్వొత్తులతో ర్యాలి నిర్వహిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు

## హేయమైన చర్య

**మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**



షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 23: జమ్ముకశ్మీరులోని పహల్గాంలో విహార యాత్రకు వచ్చిన వారిపై ఉగ్రవాదులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ప్రాణాలను తీయడం హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉగ్రవాదాన్ని అణిచివేసేలా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కఠినంగా శిక్షించాలి

**గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి**



**ఇబ్రహీంపట్నం:** పహల్గాంలో పర్యాటకుల పై దాడులు చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సత్తువెంకటరమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

షాబాద్, ఏప్రిల్ 23: మండల కేంద్రంలో గురువారం భూ భారతిపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అన్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రంలో నిర్వహించే ఈ సదస్సుకు రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతున్నట్లు చెప్పారు.

**మొయినాబాద్‌లో..**

**మొయినాబాద్ :** భూభారతి చట్టంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసీల్దా ర్ గౌతంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి కలెక్టర్ నారాయణ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యలు హాజరవుతారని తెలిపారు.

## నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 : గ్రామీణ ప్రాంతాలకు వచ్చే బస్సులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులున్నా ప్రయాణికులు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా తెలియజేయాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డీఎం వెంకటనర్సప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు 7981745576 నంబర్‌ను సంప్రదించి సమస్యలు తెలియజేయాలని ఆయన తెలిపారు.

## చేనేత కార్మికుల కమిటీ నియామకం

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 23 : మండల పరిధిలోని చిన్నరావిరాలలో తెలంగాణ చేనేత కార్మికుల ఫెడరేషన్ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడిగా గుర్రం సురేందర్, ఉపాధ్యక్షుడిగా బాల్‌లింగేశ్వర, ప్రధానకార్యదర్శిగా మాధవి, సహాయ కార్యదర్శిగా అరుణ, కోశాధికారిగా ధనలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా శరత్‌చంద్, యాదయ్యను నియమించారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు తదితరులు ఉన్నారు.

## వ్యక్తిపై దాడి.. కేసు నమోదు

మాడ్గుల, ఏప్రిల్ 23 : మండల పరిధిలోని ఇర్విన్‌కు చెందిన గోరెటి యాదయ్యపై బుధవారం అదే గ్రామానికి చెందిన గోరెటి వంశీ, గోరెటి జంగయ్య, గోరెటి యాదగిరి దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి




కేశంపేటలో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు

కేశంపేట, ఏప్రిల్ 23: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు డాక్టర్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర రావు అన్నారు. స్పెషల్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా కేశంపేట పీహెచ్‌సీని బుధవారం అకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో చిన్నారులకు అన్ని రకాల టీకాలు వేయాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై డీహెచ్‌ఎంవో అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నిఖిత, ఎంపీహెచ్‌ఈవోలు ఉపేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సూపర్‌వైజర్ మెర్సిలిన్, యూడీసీ సంగీత, సిబ్బంది చంద్రశేఖర్, రతన్‌లాల్, సంధ్య, హేమలత, హన్మంతు, ఏఎన్‌ఎం సుజాత, ఆశాలు సుమతి, వసంత, గీత, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ టైర్ ఊడి డ్రైవర్ మృతి

షాబాద్, ఏప్రిల్ 23: ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో దాని ముందు బాగం డెక్స్ విరిగి టైర్ ఊడి పోవడంతో డ్రైవర్ మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. షాబాద్ సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాలు.. షాబాద్‌కు చెందిన మలగల్ల రాజు (34) అదే గ్రామానికి చెందిన వడ్డె కుమార్ వద్ద ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ట్రాక్టర్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం రాజు హైతాబాద్ నుంచి నాగర్‌గూడకు వెళ్తుండగా మార్గం మధ్యలో రుద్రారం వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ముందు భాగంలోని డెక్స్ విరిగి టైర్ ఊడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య మలగల్ల బాలమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.



మున్సిపల్ కేంద్రంలో నూతనంగా కొనుగోలు చేసిన డోజర్, రోడ్డు శుభ్ర పరిచే యంత్రాన్ని బుధవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. - చేవెళ్ల టౌన్, ఏప్రిల్ 23



మండల పరిధిలోని బోడకొండ, లోయపల్లి గ్రామాల్లో బుధవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. - మంచాల, ఏప్రిల్ 23

## యువతి అదృశ్యం



మొయినాబాద్, ఏప్రిల్ 23 : ఓ యువతి అదృశ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. నాగిరెడ్డిగూడకు చెందిన ఎనుగుల పూనేశ్, వనజ మంగళవారం పని కోసం వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వస్తే కూతురు ప్రిన్సీ ఇంట్లో కనిపించలేదు. కూతురి ఆచూకీ లభించకపోవడంతో ఇచ్చిన ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

**ఓ వ్యక్తి అదృశ్యం**



**మొయినాబాద్ :** ఓ వ్యక్తి అదృశ్యమయ్యారు. మొయినాబాద్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఎన్కేపల్లికి చెందిన మల్కపూరం రాజుసత్తయ్య ఈ నెల 22న వెళ్లి తిరిగి రాకపోవడంతో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## గురుకులంలో సీటు సాధించిన విద్యార్థులకు అభినందన

కొందుర్గు, ఏప్రిల్ 23: కొందుర్గు దళితవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివి గురుకులంలో సీటు సాధించిన విద్యార్థులను మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. 4వ తరగతి చదువుతున్న 19మంది విద్యార్థుల్లో 16మంది గురుకుల పాఠశాలలో సీటు సాధించడం సంతోషకరమన్నారు. గత పదేండ్ల కాలంలో దళితవాడ పాఠశాల నుంచి 200మంది విద్యార్థులు గురుకుల పాఠశాల పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడం గర్వకారణమన్నారు.

## ఇండ్ల లబ్దిదారుల ఎంపికపై సర్వే

ఆమనగల్లు, ఏప్రిల్ 23 : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సర్వేను అధికారులు చేపట్టారు. ఈ సర్వేలో భాగంగా సర్వే కోసం ప్రత్యేకంగా నియమించిన అధికారులు లబ్దిదారుల వద్దకు వెళ్లి గతంలో వారు అందజేసిన పత్రాలను పరిశీలిస్తూ సర్వేను చేస్తున్నారు.

## ఆలయ భూమి వివాదం.. ఇరువర్గాల ఫిర్యాదు

మొయినాబాద్, ఏప్రిల్ 23 : మండల పరిధిలోని అమ్డాపూర్‌లో రెవెన్యూలో ఉన్న మంద పోచమ్మ ఆలయ భూమి సంరక్షణపై ఇరువర్గాలు బుధవారం తహసీల్దార్ గౌతంకుమార్‌కు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఆలయ భూమిని సంరక్షించేందుకు ప్రీకాస్టు ఏర్పాటు చేస్తుంటే ఓ వర్గం వారు అడ్డుకుంటున్నారని యాదవ సంఘం సభ్యులు తహసీల్దార్‌కు వివరించారు. ప్రభుత్వ భూమిలో ఎకర భూమి వరకు యాదవ వర్గంతో పాటు మరి కొందరు కబ్జా చేసున్నారని దళిత వర్గం నాయకులు తహసీల్దార్‌కు వివరించారు.